ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 5 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 55 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, అధికారులు కిరణ్‌కుమార్, సతీశ్, వెంకటేశ్వర్లు, జ్యోతి పద్మ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సీని పకడ్బందీగా నిర్వహించాలి

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సీని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంలో నిర్వహించిన ఎఫ్ఎల్‌సీని అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 వరకు 1,867 వీవీ ప్యాట్స్, 2,811 బీయూలు, 1,747 సీయూలను ఎఫ్ఎల్‌సీ చేస్తారని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓలు కృష్ణయ్య, సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, పార్టీల ప్రతినిధులు సవరాల సత్యనారాయణ, అబిద్, కోట గోపి, గుడిపాటి నర్సయ్య పాల్గొన్నారు.

సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ కొత్త కమిటీ

సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 5 : సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షుడిగా పాస్టర్ పుల్లూరి దానియేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిలోయం వర్షిప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రెవరెండ్ మామిడి శాంసన్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల శ్రవణ్‌కుమార్, జిల్లా చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సిల్వి సిలోయం తెలిపారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఎం.ప్రభుదాస్, మామిడి శాంసన్, డి.పాల్, కొత్తపల్లి సిల్వి, మీసాల ప్రభుదాస్, మరియన్న, జోహర్‌పాల్, లాజర్‌నాయక్, గౌరవ సలహాదారులుగా అలెగ్జాండర్, పేరాల రాజరత్నం, పలస సజీవ, దేవరుప్పల రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోక యేసురత్నం, ఉపాధ్యక్షుడిగా జలగం పీటర్‌బాబు, జనరల్ సెక్రటరీగా ధరావత్ సాలమన్ లింగానాయక్, జాయింట్ సెక్రటరీగా కందుకూరి యేసురాజు, ట్రెజరర్‌గా గంటిపంగు ఇమ్మానియేలు, ఈసీ మెంబర్లుగా జేరిపోతుల ప్రసన్నకుమారి, బి.శ్యామ్ ప్రసాద్, సభల కన్వీనర్లుగా గుగులోతు రవీందర్‌నాయక్, దుబ్బా రాజరత్నం, మీడియా కన్వీనర్‌గా దుర్గం వెంకటయ్య, కొండా పాలును ఎన్నుకున్నట్లు తెలిపారు.

పెంచికల్‌దిన్నెలో కార్డన్ సెర్చ్

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రామలింగారెడ్డి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 5 : మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి నేతృత్వంలో పోలీస్ బృందం సోమవారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా పత్రాలు లేని 73 బైక్‌లు, రెండు ఆటోలు, టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. సీఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్‌లో క్యాంపెస్ ప్లేస్‌మెంట్స్

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

చిలుకూరు, ఫిబ్రవరి 5 : విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు జర్మనీకి చెందిన ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ యాడ్‌కో గ్రూప్ నిర్వహించిన మెగా జాబ్ మేళాలో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సెలక్షన్స్‌లో 20 కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొనగా 100 మంది ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

బీజేపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి

- సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 5 : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను సవరణల పేరుతో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కాలరాయడం దారుణమని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరికావన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లంతా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్
- తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ
- పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

తుంగతుర్తి, ఫిబ్రవరి 5 : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రూ.35 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రికి సోమవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగేంధర్‌రావు మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు వంద పడకల ఆస్పత్రి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దవాఖాన ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో నాంది పలుకడం ప్రజల అదృష్టమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. ఇప్పుడున్న 30 పడకలకు అదనంగా 70 పడకలతో మొత్తం 100 పడకలతో మూడంతస్తుల భవనంలో అత్యాధునిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎక్కడా రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో ఆస్పత్రిని నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్, ఇంజినీర్లకు సూచించారు. అలాగే తుంగతుర్తి బైపాస్ నుంచి మానాపురం వరకు డబుల్ రోడ్డు మంజూరు అయిందని తద్వారా రవాణా సౌకర్యం మెరుగవడంతో తుంగతుర్తి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీఎంహెచ్ఓ కోటాచలం, డీసీఏఎస్‌హెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, ఈఈ అజీజ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, జిల్లా నాయకులు కిషన్‌రావు, రేతినేని శ్రీనివాస్‌రావు, మద్దిరాల మండలాధ్యక్షుడు అవిలమల్లు, మాజీ జడ్పీటీసీ మాన్‌సింగ్‌నాయక్, మడ్డి కృష్ణమూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, రాంబాబు, పెద్దబోయిన అజ య్ , కొండ రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నాగారం : మండలంలోని పస్తల గ్రామానికి చెందిన పులుసు రాములు, పులుసు రమేశ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. మృతుల కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ చిత్తూరు రమేశ్, ఎంపీటీసీ బండగొర్ల నరేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుమారస్వామి, తుడుసు లింగయ్య, వడ్లకొండ వెంకన్న, బుక్క శ్రీనివాస్ ఉన్నారు.

గంజాయి పట్టివేత

కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

- ముగ్గురి అరెస్ట్
- మునగాలలో కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్‌హెగ్డే

మునగాల, ఫిబ్రవరి 5 : గంజాయి సరఫరా చేసే, వినియోగించే వారిపై పటిష్ట నిఘా కొనసాగుతున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన గంజాయి వివరాలను వెల్లడించారు. మునగాల పీఎస్ పరిధిలోని మొద్దుల చెరువు స్టేజీ వద్ద కేసారం గ్రామానికి చెందిన మొంతబోయిన గణేశ్, రావిపహాడ్ గ్రామానికి చెందిన జూకటి కార్తీక్, ఎలుగు మహేశ్ డొంకరాయి దగ్గరలోని అంబాద గ్రామానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి సూర్యాపేట చుట్టుపక్కల విక్రయిస్తున్నారన్నారు. ఈ నెల 3న ఈ ముగ్గురు వ్యక్తులు రెండు బైక్‌లపై అంబాద గ్రామానికి వెళ్లి నాలుగన్నర కేజీల గంజాయిని కొనుగోలు చేసి, సూర్యాపేటకు వెళ్తున్నారు. మామిళ్లగూడెం దగ్గర పోలీస్ చెక్‌పోస్ట్ ఉండడంతో కోదాడ మీదుగా సూర్యాపేట వెళ్తుండగా నమ్మదగిన సమాచారంతో మొద్దుల చెరువు బస్ స్టేజీ వద్ద ముగ్గురిని పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ రూ.1,15,500 ఉంటుందని తెలిపారు. నిందితుల నుంచి రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మునగాలలో ప్రభుత్వ వైద్యశాల వద్ద బ్లాక్ స్పాట్‌ను ఎస్పీ పరిశీలించారు. సమావేశంలో డీఎస్పీ ప్రకాశ్, సీఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేశ్ పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదుగాలి

- అదనపు కలెక్టర్ ప్రియాంక

బ్యూటీషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట, ఫిబ్రవరి 5 : మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, సిబ్బంది చైతన్య, కవిత, రేవతి, వినోద్, తేజస్విని, భవ్య పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, ఫిబ్రవరి 5 : ఈ నెల 12న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఆనందగౌడ్, సీతారాంరెడ్డి, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 5 : మేడారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు బీమన సైదమ్మ, ఏపూరి సీతమ్మలకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, ఆర్య వైశ్య సంఘం మండలాధ్యక్షుడు రాచకొండ రామోహన్‌రావు సోమవారం బియ్యం ఇతర నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచకొండ విజయలక్ష్మి, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రాంమోహన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్‌రావు, అరుణకుమారి, వాసంతి, కొత్తా లక్ష్మణ్ పాల్గొన్నారు.

గోండ్రియాల జడ్పీహెచ్ఎస్‌కు స్టడీ చైర్‌ల అందజేత

అనంతగిరి, ఫిబ్రవరి 5 : దాతలు కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని గోండ్రియా జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తల్లాడ శ్రీనివాస్‌రావు అన్నారు. దాతలు బట్ట మాధవరావు, బండ్ల కరుణాకర్, పుసులూరి సావిత్రమ్మ సోమవారం రూ.30 వేల విలువ గల స్టడీ చైర్‌లను పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్‌రెడ్డి, ఉపేందర్, బాలాజీ, లక్ష్మినర్సయ్య, విజయ్, జానకీరాములు, వెంకటరత్నం, రంగారావు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కోదండరామాలయం పునఃప్రతిష్ఠను విజయవంతం చేయండి

- ఆలయ ధర్మకర్త రంగా

కోదండ రామస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కోదాడ, ఫిబ్రవరి 5 : కోదాడ పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న కోదండరామ ఆలయ పునఃప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఈ మహత్కార్యాన్ని పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త నాగుబండి రంగా కోరారు. సోమవారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆలయ పునఃప్రతిష్ఠ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 2019లో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. మార్చి 20న విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. ఈ క్రమంలో ఈ నెల 16 నుంచి రామ్మూర్తినగర్‌లో యాగాది క్రతువులు ప్రారంభమౌతాయని తెలిపారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణరావు, చెన్నకేశవ రావు, పందిరి సత్యనారాయణ, వెంపటి మధుసుదన్, కొత్తూరు శ్రీనివాస్‌రావు, చల్లా నరసింహరావు, దేవర శెట్టి బ్రహ్మం పాల్గొన్నారు.

కుంచమర్తిలో పశు వైద్య శిబిరం

అర్వపల్లి : వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని కుంచమర్తి గ్రామంలో సోమవారం నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ అర్జున్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్, రైతులు మన్నె నర్సయ్య, మన్నె లింగయ్య, ఉగ్గం లింగరాజు, ఉగ్గం నాగరాజు, సుంకరి వీరసోములు పాల్గొన్నారు.

నేడు వెంకట్రాంపురంలో

మేళ్లచెర్వు : మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిశ్రమ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సతో పాటు పెరటి కోళ్లు, పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసి మందులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

అర్హులైన గీత కార్మికులకు లైసెన్స్‌లు

- కౌడిన్య సంఘం జాతీయ అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 5 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్స్‌లు అందిస్తామని కౌడిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని అడ్లూరు గ్రామంలో గీత కార్మికులకు నిర్వహించిన ట్యాపింగ్ టెస్ట్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ ఏఎల్ఎన్ రావు, గౌడ సంఘ సభ్యులు వెంకటేశ్, వెంకటేశ్వర్లు, కొండలు, నాగేశులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో కుక్కర్ పేలి చిన్నారులకు గాయాలు

అనంతగిరి, ఫిబ్రవరి 5 : అంగన్‌వాడీ కేంద్రంలో కుక్కర్ పేలి ఇద్దరు చిన్నారులకు గాయాలైన ఘటన మండలంలోని శాంతినగర్‌లో సోమవారం జరిగింది. అంగన్‌వాడీ టీచర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం చిన్నారులకు పప్పు వండేందుకు కుక్కర్‌లో ఆయా పప్పు పోసి ఉడికిస్తుండగా విజిల్ ఊడి పప్పు చిన్నారులపై పడింది. ప్రమాదంలో అభినవ్, తస్వీకి గాయాలవడంతో చికిత్స కోసం కోదాడ దవాఖానకు తరలించారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రమాద సమయంలో అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 15 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.

బీఆర్ఎస్ మాచిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా వీరన్న

నాగారం, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ మాచిరెడ్డిపల్లి గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించినటలు మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మట్టగజం వీరన్న, ఉపాధ్యక్షుడిగా వడ్డే కృష్ణ, కోశాధికారిగా నాతి మహేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగళపల్లి రవీందర్, షీలా గణేశ్, ఆవులయ్య పాల్గొన్నారు.

రేపు శివాలయంలో వస్తువుల విక్రయాలకు బహిరంగ వేలం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 5 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8 నుంచి 12 వరకు జరిగే మహా శివరాత్రి జాతరను పురస్కరించుకుని కొబ్బరికాయలు, లడ్డూ, పులిహోర ప్రసాదం అమ్ముకునే హక్కుతో పాటు కొబ్బరిచిప్పలు సేకరించే హక్కు కోసం బుధవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ గుజ్జుల కొండారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా డిపాజిట్ చెల్లించాలని సూచించారు.

'కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం'

మఠంపల్లి, ఫిబ్రవరి 5 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యంతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16న చేపట్టే గ్రామీణ బంద్, సమ్మెలో గ్రామీణ ప్రాంత ఉద్యోగులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న, ఉపాధి హామీ కార్మికులు పాల్గొనాలని కోరారు.

కోదాడ రూరల్ : ఈ నెల 16న దేశవ్యాప్తంగా చేపట్టే సార్విక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి ముత్యాలు అన్నారు. సోమవారం సమ్మె నోటీసులను పాఠశాలలకు, అంగన్‌వాడి కేంద్రాలకు అందించి మాట్లాడారు.

జాతీయ స్థాయి స్మాష్ రాకెట్ పోటీలకు భార్గవాచారి



పతకాలతో భార్గవాచారి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 5 : హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని మాధవరాయినిగూడేనికి చెందిన కన్నెకంటి భార్గవాచారి జాతీయస్థాయి సీనియర్ స్మాష్ రాకెట్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు సోమవారం ఆయన తెలిపారు.

జాతీయస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలో కృష్ణవేణికి బంగారు పతకం

గోల్డ్‌మెడల్, కప్పుతో కెప్టెన్ కృష్ణవేణి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 5 : హైదరాబాద్‌లో ఈ నెల 1 నుంచి 4 వరకు జరిగిన జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో మేళ్లచెర్వుకు చెందిన పసుపులేటి కృష్ణవేణి నేతృత్వంలోని స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు సోమవారం తెలిపారు. 30 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో గ్రామీణ ప్రాంతానికి చెందిన కృష్ణవేణి కెప్టెన్‌గా వ్యవహరించి ఉత్తమ ప్రతిభతో జట్టును విజయపథాన నడిపించినట్లు చెప్పారు. గోల్డ్ మెడల్ సాధించిన మొట్టమొదటి మహిళగా జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడం పట్ల కృష్ణవేణికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్‌యాదవ్‌తో పాటు సీనియర్ క్రీడాకారులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. కృష్ణవేణి ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో గల కబడ్డీ అకాడమీలో శిక్షణలో ఉన్నది.

రోబోటిక్స్ సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న సోహం అకాడమి ఆఫ్ హ్యుమన్ ఎక్స్‌లెన్స్ హైదరాబాద్ విభాగ ఫౌండర్ సహదేవ్

అనంతగిరి, ఫిబ్రవరి 5 : అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సోహం అకాడమి ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ హైదరాబాద్ విభాగ ఫౌండర్ కొమరగిరి సహదేవ్, రాహుల్ మాట్లాడుతూ రోబోటిక్స్ సాంకేతికతపై అవగాహన కల్పించారు. కళాశాల ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ వెంకట హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేశ్‌కుమార్, వీరరాఘవరావు, బాషా, డేవిడ్, ఫరీద్, హరిప్రసాద్, రవికుమార్, శ్వేత పాల్గొన్నారు.

ఎత్తిపోతలకు నిధుల మంజూరుపై హర్షం

అనంతగిరి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

అనంతగిరి, ఫిబ్రవరి 5 : మండలంలోని శాంతినగర్ శివారులో గల ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకానికి మరమ్మతుల కోసం రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల పలువురు నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. చివరి భూములకు నీరందించేందుకు కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ ధరవత్ రామ, ఎంపీటీసీ కరిశ అనూష, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, బుర్రా సుధారాణీపుల్లారెడ్డి, కొండపల్లి వాసు, రవినాయక్, బాబునాయక్, నాగుల్‌మీరా, వినయ్, బుర్రా నరసింహారెడ్డి, కృష్ణనాయక్, స్వరూపారామారావు పాల్గొన్నారు.

సాగర్ నీటి విడుదల పట్ల హర్షం

నడిగూడెం : సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల పట్ల పలువురు రైతులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం మేజర్ కాల్వకు నీటిని విడుదల చేయడం ఆనందంగా ఉందని పేర్కొంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొలుగూరి ఉపేందర్, సోమగాని రవి, ఉమారఘువీర్, వినయ్‌వర్ధన్ పాల్గొన్నారు.

బియ్యపు గింజలపై జయ జయహే తెలంగాణ గీతం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 : కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు జయ జయహే తెలంగాణ గీతాన్ని 120 బియ్యపు గింజలపై రాసి అబ్బురపరిచారు. గతంలో 8 భాషలపై 501 బియ్యం గింజలపై జాతీయ గీతాన్ని రాసి ఆకట్టుకున్నారు.